# నూతన సర్పంచ్ చిన్నపెల్లి రాజుకు
# పేరెంట్స్ కమిటీ సభ్యుల ఘన సన్మానం



**పర్వతగిరి/డిసెంబర్23(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికై ఘన విజయం సాధించిన చిన్నపెల్లి రాజును పేరెంట్స్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యుడిగా సేవలందించిన రాజు గ్రామ పంచాయతీ ప్రథమ పౌరుడిగా ఎన్నిక కావడం ఆనందకరమని పలువురు పేరెంట్స్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు న్యాయం చేస్తూ, గ్రామాభివృద్ధినే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీ.ఎం. శ్రీ పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మాజీ పేరెంట్స్ కమిటీ వైస్‌చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో సర్పంచిగా ఎన్నికైన రాజు ఉప్పరపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు పొనగంటి స్వామి, ఆరూరి అశోక్, బిర్రు కరుణాకర్, జన్ను కుమారస్వామి, ఎరుకల ప్రభాకర్, ములుగురు శంకర్ తదితరులు పాల్గొన్నారు.